స్ట్రాంగ్ రూంకు సింబల్ లోడింగ్ యూనిట్లు

రామగిరి : ఏర్పాట్లపై చర్చిస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, మే8: భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సింబల్ లోడింగ్ యూనిట్లను సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచామని కలెక్టర్, ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని స్ట్రాంగ్ రూమ్‌లో పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాలకు చెందిన సింబల్ లోడింగ్ యూనిట్లతో పాటు, రిజర్వ్ యూనిట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచారు. సింబల్ లోడింగ్ యూనిట్లను (వీవీ ప్యాట్లలో అభ్యర్థుల చిహ్నాలను లోడ్ చేయడానికి ఉపయోగించే పరికరాలు సింబల్ లోడింగ్ యూనిట్లు) ఫలితాలు ప్రకటించిన తర్వాత కనీసం 45 రోజుల పాటు స్ట్రాంగ్ రూంలో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో డీ శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత ఇంజనీర్లు, ఈడీఎం కవిత, పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ సెంటర్లు ఏర్పాటు చేయండి

రామగిరి, మే 8: ఈవీఎంల తరలింపునకు స్ట్రాంగ్ రూములను సిద్ధం చేయాలని, కౌంటింగ్ కోసం ఏర్పాట్లు చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆదేశించారు. సెంటినరీకాలనీలోని జేఎన్టీయూలో అదనపు కలెక్టర్లు అరుణ శ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్, జగిత్యాల అదనపు కలెక్టర్ దివాకర్‌లతో కలిసి పరిశీలించారు. ధర్మపురి, పెద్దపల్లి, రామగుండం, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ప్రక్రియ జేఎన్‌టీయూ కళాశాలలో ఉంటుందని వెల్లడించారు. ఈనెల 13న పోలింగ్ అనంతరం ఈవీఎంలను రిసెప్షన్ కేంద్రాల నుంచి నేరుగా జేఎన్‌టీయూ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌లకు తరలిస్తామని చెప్పారు. స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన కలెక్టర్ అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈవీఎంలను వరుస క్రమంలో భద్రపర్చాలన్నారు. కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారులు హనుమా నాయక్, గంగయ్య, తహసీల్దార్లు పాల్గొన్నారు.

బీఎల్వోలతో అదనపు కలెక్టర్ సమీక్ష

జ్యోతినగర్, మే 8: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం ఎన్టీపీసీ ఈడీసీ మిలినీయం హాల్‌లో రామ గుండం నియోజకవర్గ పరిధిలోని బీఎల్వో సూపర్‌వైజర్లతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటరు సిప్ల్ పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని, పోలింగ్‌స్టేషన్‌లో వసతులు, వెయ్యికంటే ఎక్కువ ఓటర్ల పోలింగ్ నమోదు జరిగే 40 పోలింగ్ కేంద్రాలను గుర్తించి వలంటరీల ఏర్పాటు, ఇతర పోలింగ్ అంశాలపై బీఎల్వో సూపర్‌వైజర్లు చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ఇక్కడ రామగుండం తహసీల్దార్ కుమారస్వామి, డిప్యూటీ తహశీల్దార్ విజయ్, తదితరులు ఉన్నారు.

గోదావరిఖని : మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్

రామగిరి : మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

మంథని రూరల్ : మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టండి

- 25 ఏళ్లు సింగరేణిలో పని చేశా.. ఇక్కడి కష్టాలు తెలుసు
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

ధర్మారం: కొత్తూర్‌లో ప్రచారం చేస్తున్న కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని

గోదావరిఖని, మే 8: ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో ప్రజల తరపున గొంతెత్తాలంటే రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అభ్యర్థించారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి గోదావరిఖనిలో బుధవారం ప్రచారం చేశారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో పారిశుధ్య కార్మికులను కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. గత ఎన్నికల్లో చేసిన పొరపాటును సరిదిద్దుకొని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్‌కు మద్దతుగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్‌పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా బస్టాండ్ కాలనీలో గంగానగర్ పట్టణ కమిటీ అధ్యక్షుడు అచ్చ వేణు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. నారాయణ, కోటేశ్వరరావు, లచ్చయ్య, రాములు, కొంరయ్య, శ్రీనివాస్,జగన్నాథం, సత్యనారాయ ణ, రామస్వామి, రాజయ్య, లింగయ్య, ఆశాలు న్నారు.

వాళ్లను నమ్మితే సింగరేణికి మనుగడ ఉండదు

రామగిరి, మే 8: బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్మితే సింగరేణి సంస్థకు మనుగడ ఉండదని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సింగరేణి ఏపీఏ ఏరియా ఏఎల్‌పీ గనిలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తొలి సీఎం కేసీఆర్ సింగరేణి మనుగడతో పాటు కార్మికులకు ఎన్నో ప్రయోజనాలు కల్పించారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి సంస్థను అదానికి కట్టబెట్టేందుకు దావోస్‌లో రహస్య ఒప్పందం చేసినట్లు ఆరోపించారు. కార్మికుడిగా 25 ఏళ్లు పని చేశానని, ఇక్కడి కష్టాల గురించి తెలిసిన వ్యక్తి అని, ఈ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, నాయకులు నాగెపల్లి సాంబయ్య, దాసరి మల్లేశ్, పింగిలి సంపత్, ఇసంపల్లి రమేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి

పాలకుర్తి, మే8: అసెంబ్లీ ఎన్నిక సమయంలో హామీల పేరిట ప్రజలను మభ్యపెట్టి నట్టేట ముంచారని, గ్రామాల్లోకి వస్తున్న ఆ పార్టీ నాయకులను నిలదీయాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం ప్రధాన ద్వారం వద్ద గేట్‌మీటింగ్ నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దశాబ్దకాలం పచ్చని పంటలతో, సస్యశ్యామలం చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం 5 నెలల్లోనే అధోగతి చేసిందని మండిపడ్డారు. అగర్భశ్రీమంతుడికి, భూగర్భ కార్మికుడి మధ్య నడుస్తున్న ఎన్నికల్లో ప్రజలే న్యాయనిర్ణేతలని అన్నారు. సమావేశంలో జడ్పీ చైర్మన్ పుట్టమధు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటిచందర్, కార్మిక నాయకులు కౌశికహరి, అంతర్గాం జడ్పీటీసీ అముల నారాయణ, వైస్ఎంపీపీ ఎర్రంస్వామి, ఎంపీటీసీ బండారి శ్రీవాణి కిరణ్,కొ అష్షన్ సర్వర్, సింగిల్‌విండోచైర్మన్ మామిడాల ప్రభాకర్, పార్టీ మండలాధ్యక్షుడు ఇంజపూరి నవీన్ కుమార్, మాజీ సర్పంచ్‌లు గోండ్ర చందర్, కోల లత, పున్నం సాగర్, కొప్పు రాజేశం, చింతికింది సత్యనారాయణ, సీనియర్ నాయకులు ముల్కల కొమురయ్య, మాదాసు సతీశ్ కుమార్, తీగల కొమురెల్లి,మదన్ మోహన్‌రావు, గద్వాల నరేష్, అల్లం రాజయ్య, ఐలేశ్ యాదవ్, రాజేశం, బండి శ్రీనివాస్ గౌడ్, హుస్సేన్, నర్సయ్య, కేశోరాం కార్మికులు తోడేటి రవికుమార్ యాదవ్, బత్తినిసతీష్, శ్రీకాంత్, మల్లయ్య పాల్గొన్నారు.

కొప్పులను గెలిపించాలి

మంథని రూరల్, మే8: పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్‌ను ఎంపీగా గెలిపించాలని జడ్పీ చైర్ పర్సన్ పుట్ట మధూకర్ కోరారు. మండలంలోని గుంజపడుగు ఊర చెరువులో పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలను కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని కాంగ్రెస్ నాయకులను నిలదీస్తే దేవుళ్ల మీద ఒట్లు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆయన వెంట జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్, మిరియాల ప్రసాద్‌రావు, పీఏసీఎస్ డైరెక్టర్ బెల్లంకొండ ప్రకాశ్ రెడ్డి, దేవళ్ల విజయ్ కుమార్, యూత్ అధ్యక్షుడు కొండ రవీందర్, మాజీ సర్పంచ్‌లు కుంట రాజు,కండె రమేశ్ ఉన్నారు

ధర్మారం మండలంలో..

ధర్మారం,మే8: కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా మండల కేంద్రంతో పాటు కమ్మర్‌ఖాన్‌పేట, లంబాడి తండా (కే) గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలను కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. కొత్తూరులో ఈశ్వర్ కూతురు నందిని ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, ధర్మారం ఎంపీటీసీ -1 తుమ్మల రాంబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,గుర్రం మోహన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మిట్ట తిరుపతి, పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, నాయకులు కారుపాకల రాజయ్య, పాకాల రాజయ్య, పూస్కూరు రామారావు, ఆవుల లత, కూరపాటి శ్రీనివాస్, నాడెం శ్రీనివాస్,గాజుల రాజు, గుజ్జేటి కనకలక్ష్మి, అజ్మీరా మల్లేశం, దేవి నళినీకాంత్ తదితరులు పాల్గొనారు.

కోల్‌సిటీ, మే 8: రామగుండం నగర పాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను గోదావరిఖని సీతానగర్, మల్లికార్జున్ నగర్‌లో కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా గడప గడపకూ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మైనార్టీ సెల్ సభ్యులు పాల్గొన్నారు.

ముత్తారం, మే8: మండల కేంద్రంలో వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, అమ్ము కుమార్, మహేందర్ పాల్గొన్నారు.

కోల్‌సిటీ : సీతానగర్‌లో ప్రచారం చేస్తున్న కో-ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

ర్యాలీని ప్రారంభిస్తున్న ఏసీపీ కృష్ణ

పెద్దపల్లి టౌన్, మే 8: ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ప్రజలకు భద్రత కల్పించేందుకు కోసమే పోలీసు బలగాలతో కవాతు నిర్వహిస్తున్నాని ఏసీపీ గజ్జి కృష్ణ తెలిపారు. జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తాలో ఏసీపీ కేంద్ర పోలీస్ బలగాల కవాతును పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. పలు చౌరస్తాల గుండా ర్యాలీ సాగింది. ఇక్కడ ఎస్ఐలు లక్ష్మణ్‌రావు, ఓకార్‌యాదవ్, మల్లేశ్, శ్రీధర్, పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ధర్మారం,మే8: నంది మేడార, నల్లలింగయ్యపల్లిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జడ్పీ సీఈవో నరేందర్ బుధవారం సందర్శించారు.ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఆయా కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు.

ముత్తారం, మే 8: మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను డీఎల్పీవో శంకర్, ఎస్సై మధుసూదన్ రావు, ఎంపీవో వేణు మాధవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎల్పీవో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. పలు సూచనలు. సలహాలు చేశారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు తదితర ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఇక్కడ కార్యదర్శి సంతోష్, కారోబార్ రజినీకాంత్ , గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఒక్కో చేప పది కిలోల పైనే..

చేపలను చూపుతున్న ముదిరాజ్‌లు, మత్స్యకారులు

ముత్తారం, మే 8: కేశనపల్లిలోని కొర్లకుంట చెరువులో బుధవారం మత్స్యకారులు చేపలు పట్టారు. వలలకు చిక్కిన చేపలు ఒక్కొక్కటి 10 కిలోలకు పైనే ఉన్నాయని మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు. తాము ఇంతకు ముందు ఎన్నడూ తమ గ్రామ చెరువులో ఇంత పెద్ద చేపలు చూడలేదని ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు కందుల రాజయ్య, నూనె కుమార్, లింగయ్య, ఈరవేన మల్లేశ్, కలవేన గట్టయ్య, ముదిరాజ్ కుల సంఘ నాయకులు అన్నారు. చెరువులో పూడిక తీసి నీటి నిల్వ సామర్థ్యం పెంచడంతో చేపలు భారీ సైజులో పెరిగాయని ఆనందం వ్యక్తం చేశారు. చెరువులో చేపలు పడుతున్న విషయం తెలుసుకున్న గ్రామస్తులు కొనేందుకు పెద్ద ఎత్తున చెరువు వద్దకు చేరుకునారు. భారీ చేపలను చూసి ఆశ్చర్యపోయారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, RAVULAPELLY NIRUPA R/o H.No. 6-5-165, BRAHMANA WADA, JAGITYAL, TS. I have Changed My Name As RAVULAPELLY VASUDHA W/o. RAVULAPELLY SHESHACHALAM
NT-327815

★I, BABLEKAR NIRUPA, R/o. 6-5-165, BRAHMANA WADA, JAGITYAL, TS. I have Changed My Name As RAVULAPELLY VASUDHA W/o. RAVULAPELLY SHESHACHALAM.
NT-327815

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అధైర్య పడొద్దు..ఆదుకుంటాం

- నష్టపోయిన పంటలకు పరిహారం ఇస్తాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

తడిసిన వడ్లను పరిశీంచి మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్, మే8 : అకాల వర్షంతో పంటలు నష్ట పోయిన రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వపరంగా ఆదుకుంటా మని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు హామీ భరోసా ఇచ్చారు. కాల్వశ్రీరాంపూర్‌లో మంగళవారం కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలు , మార్కెట్ యార్డులో తడిసిన వడ్లను ఎమ్మెల్యే బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. చేతి కందే దశలో అకాల వర్షానికి పంటలు దెబ్బతినడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో దెబ్బతిన్న పంటల వివరాలు సేకరించి, ఏయే రైతుకు ఎంత నష్టం జరిగిందో క్షేత్రస్థాయిలో పరిశీలించి, నివేదికలు తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిహారం ఇప్పిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరూ ఆందోళన చెందవద్దని సూచించారు. ఇక్కడ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, నాయకులు తులా మనోహర్‌రావు, మాదాసి సతీశ్, అల్లం దేవేందర్, పులి ఇంద్రకరణ్‌రెడ్డి, సబ్బని రాజమల్లు, బంగారు రమేశ్, శివరామకృష్ణ, గోపగాని శ్రీకాంత్, మొండయ్య, తదితరులు ఉన్నారు.

ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

- పెద్దపల్లి ఉద్యానవనశాఖ అధికారి ఏ జ్యోతి

మామిడి తోటను పరిశీలిస్తున్న హెచ్ఈవో జ్యోతి

ధర్మారం,మే8: ఆయిల్‌పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని పెద్దపల్లి ఉద్యానవన శాఖ అధికారి ఏ జ్యోతి సూచిం చారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ, రివులిస్ కంపెనీ ఆధ్వర్యంలో నర్సింగాపూర్ కు చెందిన రైతు బద్దం రాంరెడ్డి ఆయిల్ పామ్ తోటలో బుధవారం పంట సాగుపై అవగాహన కల్పించారు. మండలంలో ఇప్పటి వరకు 350 ఎకరాల్లో రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది మరో 200 ఎకరాల్లో తోటలు సాగు చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటికే రైతులు మొక్కల కోసం డీడీ చెల్లించారని ఆమె వివరించారు. ఒకసారి ఈ పంట సాగు చేస్తే వేస్తే 30 ఏళ్ల వరకు పంట దిగుబడి వరసగా వస్తుందన్నారు. త్వరలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని జిల్లాలోని పెద్దరాతి పల్లి లో ఏర్పాటు చేయనున్నట్లు వివరిం చారు. కార్యక్రమంలో తిరుమల ఆయిల్ కెమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ కేశు కళ్యాంకర్, ఎం డీ.సిద్దంత్,ఏఈవో శివక్రిష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ మహేష్, రీవులిస్ డ్రిప్ ఇరిగే షన్ అగ్రాణమిష్టు రహమాన్,ఏరియా మేనే జర్ సాయి కుమార్, కోఆర్డినేటర్ సత్యనా రాయణ, స్టాఫ్ సతీశ్, రైతులు పాల్గొన్నారు.

మామిడి తోటల పరిశీలన

మండలంలోని పలు గ్రామాల్లో కురిసి న అకాల వర్షానికి దెబ్బతిన్న మామిడి తోటలను పెద్దపల్లి ఉద్యానవన విస్తీర్ణ అధికారి ఏ జ్యోతి పరిశీలించారు. హెచ్ఈ వో జ్యోతి నర్సింగాపూర్, పత్తిపాక, కొత్తూ రులో మామిడి తోటలను పరిశీలించగా రాలిన మామిడి కాయలను రైతులు ఆమె చూపించారు. అకాల వర్షంతో పాక్షికంగా మాత్రమే నష్టం వాటిల్లిందని, నివేదికను జిల్లా అధికారులకు నివేదిస్తానని తెలిపారు.

భూ ఆక్రమణదారుడిపై చర్యలు తీసుకోవాలి

ముత్తారం, మే 8: సీతంపేటలో పంచాయతీకి సంబంధించిన 30 గుంటల భూమిని ఆక్రమించి సాగు చేస్తున్న గ్రామానికి చెందిన అన్నం రాజమల్లు పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ పులిపాక నగేష్ కోరారు. ముత్తారం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఆయన మాట్లాడారు. సీతంపేట గ్రామానికి సంబంధించిన నదినాల భూమిని కొన్ని ఏళ్లుగా గ్రామానికి చెందిన అన్నం రాయమల్లు అనే వ్యక్తి అక్రమంగా సాగుచేస్తున్నాడని, దీనిపై తాను గతంలో గ్రామానికి సంబంధించిన నర్సరీ పనులు ఆ స్థలంలో చేపట్టేందుకు అక్కడికి వెళ్లగా సదరు వ్యక్తి గ్రామ పంచాయతీ సిబ్బంది, తనపై సైతం నోటికి వచ్చిన బూతులు తిట్టడమే కాకుండా కులం పేరుతో దూషించాడని తెలిపారు. దీనిపై పోలీస్ స్టేషన్లో తాను ఫిర్యాదు కూడా చేశానని తెలిపాడు. మూడు రోజుల క్రితం పంచాయతీ సిబ్బంది వెళ్లి ప్రశ్నించగా వారిని కొట్టడానికి వచ్చాడని తెలిపారు. రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోని ఆ భూమిని పంచాయితీ ఆధీ నంలోకి తెవాలని తహసీల్దార్ కు విన్నవించామని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందిం చాలని, లేకుంటే పార్లమెంట్ ఎన్నిలక తరువాత గ్రామస్తులందరం కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఇక్కడ ఇండ్ల సది, రాగుల రాజయ్యలు పాల్గొన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ధర్మారం : తడిసిన ధాన్యాన్ని చూపుతున్న బీఆర్ఎస్ నాయకులు

జూలపల్లి : ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ రమాదేవి

- అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి
- బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

ధర్మారం,మే8: అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డులో వర్షానికి తడిసిన వడ్లను బీఆర్ఎస మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం పరిశీలించారు. యార్డులో వరదకు కొట్టుకపోయిన వడ్లను పరిశీలించి బాధిత రైతులను ఓదార్చారు. అనంతరం వారు మాట్లాడారు. పండించిన పంటను అమ్ముకునేందుకు మార్కెట్‌కు తీసుకు వస్తే అకాల వర్షంతో నీటి పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. యార్డుకు తీసుకువచ్చిన ధాన్యాన్ని సకాలంలో తూకం వేయకపో వడంతో వలన రైతులు నష్టపోయారని, ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాధిత రైతులను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు పరామర్శించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఇక్కడ ఎంపీటీసీ-1 తుమ్మల రాం బాబు, ఆర్‌బీఎస్ జిల్లా మాజీ సభ్యుడు పూస్కూరు రామారావు, నాయకులు ఆవుల లత, కూరపాటి శ్రీనివాస్, నాడెం శ్రీనివాస్, గాజుల రాజు,నాయకులు దేవి వంశీకృష్ణ, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, దేవి రాజేందర్, దేవి అజయ్, గంధం తిరుపతి, అర్ధవెల్లి రాము, కొత్త మోహన్, అమరపల్లి నారాయణ, కాంపెల్లి అపర్ణ, మర్రి మమత తదితరులు పాల్గొన్నారు.

పరిహారం అందించాలి

జూలపల్లి, మే 8 : అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి డిమాండ్ చేశారు. జూలపల్లి, పెద్దాపూర్‌లోని కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ బుధవారం సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, పాటకుల అనిల్, నాడెం మల్లారెడ్డి, తొగరు శ్రీనివాస్, కొండపెల్లి కృష్ణమూర్తి, దాడి నాగరాజు, గుమ్మడి రాజిరెడ్డి, మద్దెల నరేశ్, కొమ్మ రాజు, మల్లయ్య పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి

కాల్వశ్రీరాంపూర్, మే 8: అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాల్వశ్రీరాంపూర్ లో నేలవాలిన వరి పంటలు, తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వమే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు ఆడెపు రాజు, ఇబ్రహీం, కరుణాకర్, రంజిత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పరశురాముడి జయంతి ఉత్సవాలు

కోల్‌సిటీ, మే 7: గోదావరిఖని పరశురాంనగర్‌లో శుక్రవారం నిర్వహించ తలపెట్టిన పరశురాముని విగ్రహం వద్ద అంగరంగ వైభవంగా జరిగే జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులు కోరారు. 10న ఉదయం గణపతి పూజ, పుణ్యహవచనం, నవగ్రహ పూజ, అభిషేకం, హోమం తదితర ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. అనంతరం పరశురామునికి ప్రతి ఇంటి నుంచి బోనాలతో మహిళలు ఊరేగింపుగా తరలివచ్చి నైవేద్యం సమర్పిస్తారని అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మాదిగలకు పెద్దపీట వేసింది బీఆర్ఎస్సే

రామగిరి, మే 8 : బీఆర్ఎస్ మాదిగలకు పెద్దపీట వేసిందని మాదిగ శక్తి, దళిత బంధు సాధన కమిటీ మంథని డివిజన్ అధ్యక్షుడు ఊట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఆర్ల స్వామి, మండల కన్వీనర్ బొంకూరి పోశం, కోశాధికారి గద్దల శంకర్ అన్నారు. సెంటినరీ కాలనీలో బుధవారం వారు మాట్లాడారు. పార్ల మెంట్ ఎన్నికల్లో తెలంగాణలో దళితులకు మూడు స్థానాలు రిజర్వుడు చేయగా కాంగ్రెస్ ఒక్క సీటు కూడా ఇవ్వకుండా వంచిందని ఆరోపించారు. నెల 13న గుణపాఠం చెబుతామన్నారు. పెద్దపల్లి నుంచి బరిలో ఉన్న కొప్పుల ఈశ్వర్‌కు మాదిగా శక్తి పూర్తి స్థాయిలో మద్దతు ఉంటుందని తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్ గడువు పెంపు

మంథని, మే 8: పోస్టల్ బ్యాలెట్ వేయడానికి ఈనెల 10వ వరకు గడువు పెంచినట్లు మంథని అసెంబ్లీ సెగ్మెంట్ ఎ